క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో శనీశ్వరుని విగ్రహ ప్రతిష్ట



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిన బొందిలీపురం, బాయమ్మతోటలో సఖియామఠం నిర్వహణలో ఉన్న సంజీవరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో శనీశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా జరిగింది. అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

ముగిసిన నవకోటి దత్తహోమం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నాగావళి తీరంలో చిం దత్తనాథ క్షేత్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నవకోటి దత్త హోమంలో భాగంగా 7వ కోటి హోమం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. మైసూరు దత్త పీఠం నుంచి వచ్చిన రుత్విక బృందం ఆధ్వర్యంలో లోక కల్యాణం కోసం ఈ హోమం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. క్షేత్రం ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గవర గోవిందరావు, జయలక్ష్మీ మాతృమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చెవిటమ్మ ఉత్సవాలు



పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి, సీపన్నాయుడుపేట గ్రామదేవత చెవిటమ్మతల్లి ఉత్సవాలు సోమవారం వైభవం ప్రారంభమయ్యాయి. ఐదేళ్లకోసారి జరిగే ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజు దుర్గమ్మ పుట్ట వద్ద విశేష పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.మంగళవారం ప్రధాన ఉత్సవం జరగనుంది. సాయంత్రం 3 గంటలకు అమ్మవారి ఆలయానికి మహిళలు ముర్రాటలతో వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తారు.

సప్లిమెంటరీకి విద్యార్థులను సిద్ధం చేయాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను పూర్తిస్థాయిలో సమాయత్తం చేయాలని ఇంటర్మీడియెట్ విద్య డీవీఈవో కోట ప్రకాశరావు పేర్కొన్నారు. సోమవారం శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్ష నిర్వహించారు. ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఇంటర్మీడియెట్ బోర్డు ఆర్ఐఓ ప్రగడ దుర్గారావు మాట్లాడుతూ సప్లిమెంటరీ ఫీజులను 24లోగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాళ్లు బి.శ్యామ్‌సుందర్, ఆర్.భూషణ్‌రావు, ఎం.కృష్ణవేణి, పట్నాయక్, పీవీఎల్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా సీతారాముల కల్యాణం



శ్రీకాకుళం కల్చరల్: స్థానిక మొండేటివీధి షిరిడీసాయిబాబా ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు భద్రం లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. షిరిడీసాయి సేవా సంఘం ప్రతినిధులు జి.వెంకటేశ్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దొంగదోపు ఉత్సవం



ఆళ్వారు, ఆదిత్యుని వర్గాల మధ్య సంవాదం

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం దొంగదోపు ఉత్సవం ఘనంగా జరిగింది. ముందుగా కళ్యాణ ఆస్థానం నుంచి ఉషాపద్మినిఛాయా దేవేరులతో శ్రీస్వామి వారి కల్యాణ ఉత్సవమూర్తులను వెండి సింహ వాహనంపై తిరువీధిగా ఊరేగించి చిన్న ఉద్యానవన తోటలో కొలువుదీర్చారు. పెద్ద తోట తిరుమంగయాళ్వారు చరిత్రలో భాగంగా ఆళ్వారును వేంచేసింపజేశారు. ఈ సందర్భంగా ఆళ్వారుకు, ఆదిత్యునికి మధ్య జరిగిన సంవాదం భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, భాస్కరభట్ల నర్సయ్యశర్మ, భాస్కరభట్ల శ్రీరామశర్మ, బంకుపల్లె రమేష్ శర్మ, డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్, అరుణ దంపతులు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ పాల్గొన్నారు.

పదింతల విజయం

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించి ఔరా అనిపించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రశంసలు అందుకున్నారు.

• గార మండలం



వాడ ధనలక్ష్మీ (590) | చౌదరి శ్రావణి (586) | వెలమల యామిని (585) | పడాల దేవిక (584) | వి. గాయత్రి (583)

గార: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాల్లో సత్తా చాటారు. కేజీబీవీలో 38 మందికి గానూ అందరూ ఉత్తీర్ణత శసాధించారు. ఎం.సంజన(553), బి.జ్యోత్స్న(543) మార్కులు సాధించారు. గార జెడ్పీ హైస్కూల్లో 143 మందికి 134 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.వైశాలి 573 మార్కులు సాధించింది. బుద్ధా స్కూల్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించగా ఎస్.జగదీశ్వరి 577 మార్కులు, సాందీపని పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణులవ్వగా బి.శ్రీలత రెడ్డి 587 మార్కులు సాధించారు. ఏకైక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల వమవరల్లిలో అందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. వాడ ధనలక్ష్మీ 590, చౌదరి శ్రావణి 586, వెలమల యామిని 585, పడాల దేవిక 584, వి.గాయత్రి 583 అత్యధిక మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్ చిట్టితల్లి తెలిపారు.

• రణస్థలం మండలం



కె.శీరీష (591) | వి. కిరణ్ (589) | సుఫియా షాన్ (588) | పి. తనూషా (588)

రణస్థలం: మండలంలోని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆదర్శ పాఠశాల కె.శిరీష (591), వి.కిరణ్(589), సుఫియా షాన్ (588), పి.తనూషా(588), కేజీబీవీ విద్యార్థులు కె.దివ్య (557), సీహెచ్ చరిష్మా (546), సీహెచ్ సంజనీ (545), పైడిభీమవరం హైస్కూల్‌లో కాజా శిరీష(570) మార్కులతో మెరుగైన మార్కులు సాధించారు.

• రాణించిన మున్సిపల్ విద్యార్థులు



కురిటి ప్రేమ్ కుమార్ (588) | వంజరాపు రమ్య (582)

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరంలోని అంధవరపు వరహానరసింహం మున్సిపాల్ ఉన్నత పాఠశాలలో 143 మందికి 118 మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం పి.ఇందిరా మణి తెలిపారు. కురిటి ప్రేమ్ కుమార్‌కు 588, వంజరాపు రమ్య 582 మార్కులు సాధించారన్నారు. నారాయణ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన కల్లూరి గీతా ప్రణయ 592 మార్కులు సాధించారు.

• లావేరు మండలం



అడప తేజేశ్వరి (586)

ఎచ్చెర్ల: లావేరు మండలం బెజ్జిపురం ఉన్నత పాఠశాల విద్యార్థి అడపా తేజేశ్వరీ 586 మార్కులు సాధించి లావేరు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. లావేరు మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. మురపాక కస్తూరిబా బాలికల విద్యాకేంద్రంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. జె.షణ్ముఖప్రియ(578), జి.చందన(576), పి.పావని(572) మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ బి.సుధ అభినందించారు.

• జి.సిగడాం మండలం



ఎన్.ప్రదీప్‌కుమార్ (580)

జి.సిగడాం: స్థానిక మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 99 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. నరవ ప్రదీప్‌కుమార్ 580 మార్కులు సాధించారు. కేజీబీవీలో 90 శాతం ఉత్తీర్ణత సాధించగా కె.వెన్నెల 548 మార్కులు సాధించింది. జి.సిగడాం జెడ్పీ హైస్కూల్లో 92 శాతం ఉత్తీర్ణత రాగా వి.యోగి 563 మార్కులు సాధించారు. సంతవురిటి, జి.సిగడాం వసతి గృహాలు సైతం శతశాతం ఉత్తీర్ణత సాధించాయి.

• ఫలితాలు అదుర్స్

శ్రీకాకుళం న్యూకాలనీ: పదో తరగతి ఫలితాల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన పలు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. ముఖ్యంగా శ్రీకాకుళం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూళ్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో సత్తాచాటారు. 550కుపైగా మార్కులు సాధించినవారు 100 మంది వరకు ఉండటం విశేషం.



ఫరీదుపేటలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

• ఎచ్చెర్ల మండలం



గుజ్జు శ్రీహర్ష (591) | తారా మోహన్ వెంకట్ సాయిరాం(585) | ముని మణికంఠ (594)

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం ఎస్ఎం పురం గురుకుల పాఠశాల నుంచి 73 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. గుజ్జు శ్రీహర్ష 591 మార్కులు సాధించాడు. ఏపీ మోడల్ స్కూల్ కుప్పిలి నుంచి 95 మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. దుప్పలవలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల బాలురు నుంచి 75 మంది హాజరు అందరూ పాసయ్యారు. తారా మోహన్ వెంకట్ సాయిరాం 585 మార్కులు సాధించారు. ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి 73 మంది పరీక్షకు హాజరు కాగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు. పొన్నాడ కేజీబీవీ నుంచి 40 మందికి అందరూ పాసయ్యారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 94 మంది హాజరు కాగా, 92 మంది ఉత్తీర్ణత సాధించారు. అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 111 మంది హాజరు కాగా అందరూ పాసయ్యారు. ముని మణికంఠ 594 మార్కులు సాధించారు. ఫరీదుపేట ఉన్నత పాఠశాల నుంచి 21 మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణ సాధించారు.

• శ్రీకాకుళం



ఉత్తమ మార్కులు సాధించిన మహాత్మా జ్యోతిబాపూలే ఏపీబీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని హయాతీనగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీబీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఎస్.ప్రవంతి, పి.అనుశ్రీ, బి.స్నేహ, ఎల్.మనీషా, జి.మౌణిక 572 మార్కులు సాధించారని చెప్పారు.



ఎ.దీపిక (582) | ప్రవల్లిక (581)

శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని సాంఘిక సంక్షేమశాఖ అంబేడ్కర్ గురుకులలో 80 మందికి 79 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఎ.దీపిక 582, ప్రవల్లిక 581 మార్కులు సాధించినట్లు చెప్పారు. సింగుపురం హైస్కూల్లో 135 మందికి 125 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం కె.తిరుమలదేవి తెలిపారు. శాస్త్రులపేట ఎంజేపీ స్కూల్‌లో 75 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ధర్మాన నామినేషన్ విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థిగా మంత్రి ధర్మాన ప్రసాదరావు ఈ నెల 24న నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్, ఎస్సీ సెల్‌జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, పార్టీ నగర, రూరల్, గార అధ్యక్షులు సాధు వైకుంఠరావు, చిట్టి జనార్దనరావు, పీస గోపి పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని పార్టీ కార్యాలయం టౌన్‌హాల్‌లో సోమవారం నామినేషన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటలకు అరసవల్లి మిల్లు జంక్షన్ వద్దకు అందరూ చేరుకోవాలని, అక్కడి నుంచి కలెక్టరేట్‌కి 10.30 గంటలకు చేరుకుని నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వాంబే కాలనీ వరకు ధర్మన ప్రసాదరావు ర్యాలీగా తరలివెళ్తారని, అనంతరం అక్కడ హాజరైన అశేష జనవాహిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతారని పేర్కొన్నారు. జిల్లా ముఖద్వారం పైడిభీమవరంలో ఈ నెల 23న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మనమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రవేశిస్తుందని, ధర్మాన కృష్ణదాస్ నాయకత్వంలో స్వాగతం పలికేందుకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, మండవల్లి రవి, మైనార్టీసెల్ నాయకులు ఎం.ఏ.బేగ్, అంధవరపు కొండబాబు, ఎ.వి.రమేష్, మెరక సూర్యనారాయణ, బుర్రా వెంకటరావు, బుర్రా మధు తదితరులు పాల్గొన్నారు.



50వ డివిజనల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మంత్రి ధర్మాన ప్రసాదరావు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారంపేటలోని 50వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు మెరక సూర్యనారాయణ, పంకు ప్రసాద్, సీనియర్ నాయకులు కింజరాపు రామారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ తంగి వెంకటరావు, ఆటో యూనియన్ లీడర్ పంకు రాజు, శంకర్, రాగోలు విజయ్, బుజ్జి, అప్పలరాజు పాల్గొన్నారు.



గార: కొర్నిలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి

గార: వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ధర్మాన సతీమణి గజలక్ష్మి కోరారు. సోమవారం కొర్ని పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వజ్జ అప్పలనాయుడు , రమణమూర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు నామినేషన్‌కు అందరూ హాజరుకావాలని ఎంపీపీ రఘురామ్ కోరారు. ఈ మేరకు కొర్లాం, అంబళ్లవలస గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీస శ్రీహరిరావు, తిరుపతిరావు, అరవల చిన్నప్పారావు, ఎంపీటీసీ ఠాగూర్, అరవల రామారావు, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి



ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని విజయనగరం ఎంపీ, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఎచ్చెర్ల గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 100 సచివాలయాల పరిధిలో మెజారిటీ లక్ష్యంగా పార్టీ క్యాడర్ పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బల్లాడ జనార్దనరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ యండపల్లి ఈశ్వరరావు, నాయకులు తండ్యాన లక్ష్మణరావు, దన్నాన ఎల్లయ్య, అల్లు కన్నబాబు పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని బంటుపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బంటుపల్లిలో కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జేసీఎస్ ఇంచార్జ్ చిల్ల వెంకటరెడ్డి, బంటుపల్లి మాజీ సర్పంచ్ పాశపు ముకుంద పాల్గొన్నారు.

టీడీపీకి ఎంపీటీసీ రాజీనామా



బోరుబద్ర చంద్రకళ

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ బోరుబద్ర చంద్రకళ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు లేఖ అందించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో రాజకీయ పరిస్థితులు, కుమ్ములాటలు జరుగుతున్నాయని, ఎన్టీఆర్ ఆశయ సాధనకు తూట్లు పొడుస్తున్నారని, పార్టీ విధి విధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం జగన్ గెలుపే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న క్రిస్టియన్లు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిరుపేదలంతా ఆనందంగా ఉన్నారని వై.ఎస్.విమలారెడ్డి అన్నారు. శ్రీకాకుళం నగరంలో ఓ ప్రైవేటుహోటల్‌లో సోమవారం క్రైస్తవులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగువర్గాల వారంతా ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలన్నారు. సీఎం జగన్ కోసం ప్రార్థనలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్పు

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గార మండలానికి చెందిన అంబటి కృష్ణ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 నియోజకవర్గాల అభ్యర్థులను మారుస్తూ పీసీసీ చీఫ్ షర్మిల సోమవారం జాబితా విడుదల చేశారు. ఇంత వరకూ శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన పైడి నాగభూషణరావును తప్పిస్తూ అంబటి కృష్ణకు అవకాశమిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నామినేషన్ వేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గార: శ్రీకూర్మం, అంపోలు పోలింగ్ కేంద్రాలను ఏఎస్పీ డాక్టర్ జి. ప్రేమ్‌కాజల్ సోమవారం పరిశీలించారు. మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, బందోబస్తు ఏర్పాట్లుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై కె.కృష్ణకుమార్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

శ్రీకాకుళం అర్బన్: పర్యావరణాన్ని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని శ్రీకాకుళం నగరపాలక కమిషనర్ తమీమ్ అన్సారియా అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోమవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ బ్యానర్‌ను ఆవిష్కరించారు. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనలో భాగంగా క్లబ్ తరపున గుడ్డ సంచులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, బాడాన దేవభూషణరావు, టి.రాంగోపాల్, శిల్లా మణి, సభ్యులు దీర్ఘాసి తిరుమలరావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు



చిన్నమురపాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: పాలఖండ్యాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న గొర్లె పరిమళ

ఎచ్చెర్ల: వైఎస్సార్‌సీపీ పాలనలో ఇంటివద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం లావేరు మండలం పెద్దమురపాక, చిన్నమురపాక పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటా ప్రచారం చేపట్టి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, బొంతు సూర్యనారాయణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చాంద్ బాషా, ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు జగ్గరోతు తవిటినాయుడు, వైస్ ఎంపీపీలు, లుకలాపు శ్రీను, అలువన రమణమ్మ, నాయకులు బాలి శ్రీనివాసనాయుడు, నడిమింటి కుమారి, సర్పంచ్ పెయ్యిల నాగమణి, సర్పంచ్ ప్రతినిధి పెయ్యిల లక్ష్మణరావు, చిన్నమురపాక ఎంపీటీసీ చిరుపురపు రాంబాబు పాల్గొన్నారు.

జి.సిగడాం: పేదల కష్టాలను తెలిసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేస్తే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరుతాయని ఎమ్మెల్యే కిరణ్ సతీమణి పరిమళ అన్నారు. సోమవారం పాలఖండ్యాం, సీతంపేటలో వైఎస్సార్ సీపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, సర్పంచులు ధారబోయిన రెయిమ్మ, గేదెల మల్లిబాబు, ఎంపీటీసీ గేదెల వరలక్ష్మి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, రాష్ట్ర డైరెక్టర్ వి.అరుణకుమారి, నాయకులు బత్తుల సన్యాసిరావు, మక్క వెంకటిసాయి, వై.ప్రకాశరావు, కంది రమాదేవి, ఆబోతుల జగన్నాథం, వాన ప్రమీల, నారాయణరావు, ధర్మారాజ్, శివకుమార్, లక్ష్మణరావు శ్రీనివాసరావు, రాములు, అప్పలనాయుడు, అప్పలసూరి, మోహన్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం



కంటైనర్‌లోకి దూసుకెళ్లిన కారు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట పంచాయతీ కింతలిమిల్లు సమీపంలోని ఫ్లై ఓవర్ వంతెనపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. విశాఖపట్నం నుంచి వస్తున్న ట్రాన్స్‌పోర్టు కంటైనర్‌ను ఓవర్ టేక్ చేయబోయిన కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన జి.కృష్ణ, రమ్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎచ్చెర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ చేసిన కంటైనర్ డ్రైవర్ ఎస్.సింగ్‌పై కేసు నమోదు చేశారు.